క్లుప్తంగా

నోట్ పుస్తకాలు పంపిణీ



నోట్ పుస్తకాలను పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

తూప్రాన్: రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు నోట్ పుస్తకాలు శనివారం తన నివాసంలో పంపిణీ చేశారు. రాష్ట్ర బేడ బుడగ జంగాల సంఘం వైస్ చైర్మన్ చింతల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు చింతల దశరథ మంత్రి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థుల కోసం ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, విబుద్ధి కుమార్, నర్సింలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న జెడ్పీచైర్మన్ హేమలత

మెదక్ కలెక్టరేట్: సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన జిల్లా క్రీడాకారులను జెడ్పీ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్ శనివారం అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ భిక్షపతి, భరత్‌గౌడ్, క్రీడాకారులు వినోద్, ఫయాజ్, శ్రీరామ్, వినయ్, చింటు, రాహుల్, నిజాం పాల్గొన్నారు.
మనోహరాబాద్(తూప్రాన్): యువత క్రీడల వైపు మొగ్గు చూపి రాణించాలని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీల్లో రెండో స్థానం సాధించిన మండల క్రీడాకారులను ఆమె అభినందించారు. కాగా పోటీల్లో తాము సాధించిన ట్రోఫీని జెడ్పీ చైర్‌పర్సన్‌కు చూపించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, క్రీడాకారులున్నారు.

చిరుధాన్యాలు పండించాలి



చిట్కుల్‌లో మాట్లాడుతున్న సైంటిస్ట్ శోభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): వరి సాగు తగ్గించి, చిరు ధాన్యాల పంటలు ఎక్కువగా పండించాలని సీనియర్ సైంటిస్ట్ శోభ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రైతులు డప్పు చప్పుళ్లతో ట్రాక్టర్లను ఊరేగించగా, గిరిజన మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సైంటిస్ట్ శోభ మాట్లాడుతూ.. వరిగడ్డిని తగలబెట్టడం సరైంది కాదన్నారు. మన ఉత్పత్తులను మనమే తయారు చేసుకోవాలన్నారు కార్యక్రమంలో ఏఓ బాల్‌రెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, ఏపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యాంకుమార్, వైస్‌ఎంపీపీ విశ్వంభర, సొసైటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సర్పంచ్‌లు గోపాల్ రెడ్డి, బుజ్జిబాయి, రాకేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా చిట్కుల్ చెక్‌డ్యామ్



అజ్జమర్రి చెక్ డ్యామ్ పరిశీలిస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్ తదితరులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): నూతనంగా నిర్మించిన అజ్జమర్రి చెక్ డ్యామ్ పరిసరాలు, సింగూర్ ప్రాజెక్ట్ నీటి విడుదల అవ్వడంతో ఆహ్లాదకరంగా మారిందని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. శనివారం ఆమె మండలంలోని అజ్జమర్రి గ్రామ శివారులో రూ. 4.3 కోట్లతో దాదాపుగా పూర్తయిన చెక్ డ్యామ్ నిర్మాణం, గ్రామంలో జరుగుతున్న మన ఊరు – మన బడి నిర్మాణ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అజ్జమర్రి చెక్ డ్యామ్ నిర్మాణంతో స్థానిక రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణంతో రైతులు ఏటా రెండు పంటలు పండిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురాంరెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, పీఆర్‌ఏఈ మధుబాబు, ఎంపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యాంకుమార్ పాల్గొన్నారు.



రామాయంపేట(మెదక్): నార్సింగిలో..



నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ..



కొడిపల్లి(నర్సాపూర్): వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



తూప్రాన్‌లో ..



చిన్నశంకరంపేట(మెదక్): సూరారంలో ..



కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్లలో రైతు సదస్సును ప్రారంభిస్తున్న ఎంపీపీ మంజుల



నర్సాపూర్: వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు



రామాయంపేట(మెదక్): ఎడ్లబండిపై వెళ్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో..

ఘనంగా రైతు దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా శనివారం రైతు దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఎండ్ల బండ్లను ఊరేగించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.



వెల్దుర్తి(తూప్రాన్): వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లి రైతు వేదిక సదస్సులో నాయకులు, రైతులు



మెదక్ రూరల్: బ్యాతోల్‌లో రైతు దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి



పాపన్నపేట(మెదక్): మల్లంపేటలో..



చేగుంట(తూప్రాన్): మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో రైతు వేదికను ప్రారంభిస్తున్న సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

చాకరిమెట్లలో భక్తుల పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందండి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు సత్యనారాయణస్వామి మండపంలో సామూహిక వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్‌శర్మ, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ ఉన్నారు.



సామూహిక వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

బడిబాటపై అవగాహన ర్యాలీ



పెద్దశంకరంపేట(మెదక్): బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు



నర్సాపూర్: అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు

పెద్దశంకరంపేట(మెదక్): బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ.. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పేటలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరళ, ఏఎన్‌ఎం కమల, ఆశవర్కర్లు పాల్గొన్నారు.
నర్సాపూర్: ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టామని ఎంఈఓ బుచ్యానాయక్ అన్నారు. అందులో భాగంగా పట్టణంలోని పలు కాలనీల్లో తిరిగి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేదుకు పేర్లు నమోదు చేయించామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విఠల్, సర్వేస్, ఉపాధ్యాయులు వీరేశం, సామ్యానాయక్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మమత, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.
కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు బడిబాట నిర్వహించారు.

ప్రొటోకాల్ పాటించరా ?

తహసీల్దార్‌పై చైర్‌పర్సన్ ఆగ్రహం



తహసీల్దార్ శ్రీనివాస్‌చారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): రైతు ఉత్సవాల్లో ప్రొటోకాల్ పాటించకపోవడంపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి తహసీల్దార్ శ్రీనివాస్‌చారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని తన సొంత గ్రామం గోమారంలో నిర్వహించిన రైతు సదస్సు గురించి సమాచారం ఇవ్వకపోవడం, స్టేజి మీద ఏర్పాటు చేసిన బ్యానర్‌పై తన ఫొటో పెట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు సమాచారం ఇవ్వకపోవడంపై తహసీల్దార్‌పై చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తానని సునీతారెడ్డి అన్నారు.

5న లోక్‌అదాలత్‌పై సమావేశం

నర్సాపూర్: మెగా అదాలత్‌పై ఈనెల 5న కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశామని జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 10న మెగా లోక్ అదాలత్ కార్యక్రమం చేపట్టాల్సి ఉందని చెప్పారు. లోక్ అదాలత్ నిర్వహణ కోసం ఆయా శాఖల అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రతినిధులతో కోఆర్డినేషన్ సమావేశం ఈనెల 5న సాయంత్రం ఐదు గంటలకు కోర్టు ఆవరణలో ఏర్పాటు చేశామని వివరించారు. లోక్ అదాలత్ పరిధిలోకి వచ్చే కేసుల్లో ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని రాజీ కుదుర్చుకోవాలని సూచించారు.

రైతులకు అన్యాయం చేస్తూ.. రైతు సభలా?

రెవెన్యూ అధికారులపై రైతుల ఆగ్రహం



మహ్మద్‌నగర్‌లో అధికారులతో రైతుల వాగ్వాదం

కౌడిపల్లి(నర్సాపూర్): తరతరాలుగా కాస్తులో ఉన్న రైతులకు అన్యాయం చేస్తు ఇతరుల పేరున భూమిని పట్టాలు చేస్తూ రైతు సభలు ఎలా నిర్వహిస్తారని రెవెన్యూ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వేదిక వద్ద రైతుసభను నిర్వహించొద్దని వంటలు ప్రారంభించగా, పొయ్యిలో నీళ్లు పోసి ఆర్పేశారు. ఈ సంఘటన మండలంలోని మహ్మద్‌నగర్ రైతువేదిక వద్ద శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతువేదిక వద్ద రైతు సభలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో గ్రామంలోని సర్వేనంబర్ 284లో 75ఎకరాల్లో రైతులు ఎన్నో తరాలుగా తమ పేరున పట్టాలు ఉండగా కాస్తులో సైతం ఉన్నామన్నారు. ఇప్పుడు అధికారులు మరో వ్యక్తి పేరిట 11 ఎకరాలు రిజిస్టర్ చేశారని చెప్పారు. దీంతో రైతుల భూములనుఆక్రమించుకునేందుకు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతులు వెంకన్న, కృష్ణ తదితరులు చెప్పారు. రైతు సభను నిర్వహించొద్దని డిమాండ్ చేశారు. దీంతో ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి కల్పించుకొని రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని దశాబ్ది ఉత్సవాలు అయ్యాకా రెవెన్యూ అధికారుతో మాట్లడుదామని రైతులకు నచ్చచెప్పారు.

ఎమ్మెల్యే హామీతో రైతుసభ..

రైతులు భూ సమస్యను పరిష్కరించేందుకు వారంలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. రైతుల భూ సమస్య పరిష్కారం కాకపోతే సర్పంచ్ పదవితో పాటు బీఆర్‌ఎస్‌కు గ్రామంలో అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులందరూ ముక్కుమ్మడిగా రాజీనామలు చేస్తామని సర్పంచ్ దివ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు చెప్పారు.

ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



మెదక్ మున్సిపాలిటీ: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మొక్క నాటిన మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, డాక్టర్లు

మెదక్‌జోన్: రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను పిల్లికొటాల్ శివారులోని ఎంసీహెచ్ ఆస్పత్రిలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, నాయకులు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ పీసీ శేఖర్ తదితరులు ఉన్నారు.
మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కేక్‌కట్ చేశారు.
రామాయంపేట(మెదక్): మంత్రి హరీశ్‌రావు జన్మదినం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో రామాయంపేటలో ఆస్పత్రి వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, ఆస్పత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ లింబాద్రి, నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు.

రైతు దినోత్సవంలో మున్సిపల్ చైర్మన్‌కు స్వల్పగాయాలు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో రైతు దినోత్సవాన్ని శనివారం రైతులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి రైల్వే స్టేషన్ వద్ద గల రైతు వేదిక వరకు రైతులు ర్యాలీగా వెళ్లారు.
మున్సిపల్ చైర్మన్‌కు స్వల్పగాయాలు
పట్టణ శివారులోని రైతు వేదిక వద్ద రైతులతో సమావేశం ముగిసిన అనంతరం రైతులు భోజనాలకు పెడుతున్న సమయంలో ఒకేసారి జోరుగా ఈదురుగాలి వచ్చింది. దీంతో సమావేశం నిర్వహించిన టెంట్ నెలకొరిగి పోగా.. కుర్చీలు చెల్లా చెదురయ్యాయి. టెంట్ కూలడంతో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అశోక్‌లకు టెంట్ రాడ్ తగిలి తలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరితో పాటు పలువురు మహిళా రైతులకు సైతం తలకు దెబ్బ తగిలి స్వల్ప గాయాలయ్యాయి. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, మున్సిపల్ కమిషనర్ జానకి రాం సాగర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ ముదిరాజ్ భవన నిర్మాణ భూమిపూజకు తరలిరండి



చిన్నశంకరంపేట(మెదక్): జూన్ 5న మెదక్ జిల్లా కేంద్రంలో నిర్మించే ముదిరాజ్ భవన నిర్మాణ భూమిపూజకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలి రావాలని ముదిరాజ్ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బోయిని అరుణ అన్నారు. శనివారం మండలంలోని మిర్జాపల్లి గ్రామ పెద్దమ్మ దేవాలయం వద్ద ముదిరాజ్ సంఘం సభ్యులతో ఆమె మట్లాడుతూ.. మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం 1.20 భూమిని కేటాయించిందని, శాసనమండలి ఉప సభాపతి బండ ప్రకాష్ సహకారంలో మంజూరైన రూ.50 లక్షలు ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 5న జిల్లా కేంద్రంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి ఉపసభాపతి బండ ప్రకాష్, మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు ప్రభాకర్, మిర్జాపల్లి గ్రామ నాయకులు కుంట రాజు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

◆ పరామర్శ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు నస్కల్, కె వెంకటాపూర్ గ్రామాల్లో శనివారం అకాల మరణం చెందిన కుటుంబాలను మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు పరామర్శించారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో నూతన బోరు పనులకై భూమి పూజ నిర్వహించారు. అనంతరం నస్కల్, కె వెంకటాపూర్, నిజాంపేట గ్రామాల్లో ఇంటి పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలను పరామర్శిస్తూ ఒక కుటుంబానికి వారి పిల్లల భవిష్యత్ కోసం రూ.25వేలను పిల్లల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయిస్తానని హామీ నిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌ఓ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ సాగర్, శ్రీకాంత్, శ్రీనివాస్, బాబు, రాజు, పరశురాం గౌడ్, భరత్, అజయ్, దేవరాజ్, ఝాన్సీ రాథోడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి వాములు దగ్ధం



తూప్రాన్: విద్యుత్ షార్ట్ సర్క్యూత్‌తో గడ్డి వాములు దగ్ధం అయిన సంఘటన మండలంలోని దతార్‌పల్లిలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొత్తూరు బాల్‌రాజ్‌కు చెందిన వ్యవసాయ బావి వద్ద గడ్డివాములు శనివారం సాయంత్రం విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ కారణంగా 250 గడ్డి మోపులు పూర్తిగా బూడిదయ్యాయి. సుమారు రూ.20 వేల వరకు నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.